www.pengundailynews.com

# పెన్ గన్

తెలుగు దిన పత్రిక




Published from : Hyderabad | హైదరాబాద్ | సంపుటి :10 | సంచిక :164 | ఆదివారం 19 జనవరి 2025 | పేజీలు :05 | వేల : 2.00

వారం వర్జ్యం:

షష్ఠి పూర్తి

ఆదివారం, సూర్యోదయం: 6.50, సూర్యాస్తమయం: 6.04, శ్రీ క్రోధి నామ సంవత్సరం, ఉత్తరాయణం, హేమంత ఋతువు, పుష్యమాసం, కృష్ణపక్షం, షష్ఠి పూర్తి, ఉత్తర ఫల్గుణి: సా.5.07, వర్జ్యం: రా.2.23 4.09కు, రాహుకాలం: సా. 4.30ల 6.00కు, యమగండ కాలం: ప.12.00ల 1.30కు, దుర్ముహూర్తం: సా.4.34ల 5.19కు .



సైఫ్ సర్ నను క్షమించు

సైన్మాలో..

# పెన్ గన్ క్యాలెండర్ ఆవిష్కరించిన

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : అనుదినం ప్రతిక్షణం ప్రజల గొంతై ప్రజల పక్షాన ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిల పనిచేస్తూ ముందుకు సాగుతున్న ఏకైక పత్రిక పెన్ గన్ తెలుగు దినపత్రిక అని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. ఆయన శనివారం నాడు తన కార్యాలయం లో పెన్ గన్ 2025వ నూతన కాలమానిని క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ అనునిత్యం ప్రజల పక్షాన ప్రజల కొరకు పని చేస్తూ ముందుకు సాగుతున్న పత్రిక పెన్ గన్ దినపత్రిక అన్నారు.ఎప్పటికప్పుడు ప్రజల గొంతుకై ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ ప్రజలతో మమేకమై ఉన్నది ఉన్నట్టుగా నిజాయితీగా వాస్తవాలను ప్రచురించే ప్రచురణ చేసే పత్రిక పెన్ గన్ అన్నారు. పెన్ గన్ పత్రిక ప్రజల పత్రిక అని అని కేంద్ర మంత్రి తెలిపారు. అనంతరం వార్తల సేకరణలో చురుకుగా ఉంటూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజలకు అధికారులకు తెలిసేలా వార్తలు అందిస్తున్న ఎడిటర్ రాయికోటి నర్సిములు ను కేంద్ర మంత్రి అభినందించారు. తర్వాత ఎడిటర్ రాయి కోటి నర్సిములు కేంద్ర మంత్రి కి ధన్యవాదాలు తెలిపి శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జహీరాబాద్ బీజేపీ సీనియర్ నాయకురాలు సావిత్రి బాయి పూలే మహిళ పురస్కార్ అవార్డు గహీత జ్యోతి పండాల్,ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స(ఐఎఫ్ డబ్ల్యూజే)జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గొయి ప్రభాకర్ ఎల్పింగ్ హాండ్స్ ఫౌండేషన్ చైర్మన్ మోరంగిపల్లి జైపాల్ తదితరులు ఉన్నారు.

## రేషన్ కార్డుల జారీ

# నిరంతర ప్రక్రియ

### కార్డులు రానివారు గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవచ్చు : మంత్రి ఉత్తమ్



హైదరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : రేషన్ కార్డుల జారీ నిరంతర పక్రియ అని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో అర్హులకు రేషన్ కార్డు లు అందేవరకు ఈ పక్రియ కొనసాగుతూనే ఉంటుం దున్నారు. ఇప్పుడు కొత్త రేషన్ కార్డుల జాబితాలో పేర్లు రానివారు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. కులగణన, సామాజిక, ఆర్థిక సర్వే వివరాల ఆధారంగా, పాత రేషన్ కార్డుల సమాచారం ప్రకారం అర్హుల పేర్లు నమోదు చేసినట్లు చెప్పారు. అర్హులని భా వించినవారు.. ఎవరికైనా కార్డులు రాకపోతే గ్రామ సభ ల్లో మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. దరఖాస్తు చేసు కున్న అర్హులందరికీ రేషన్ కార్డులు జారీ చేస్తామన్నారు.

## త్వరలోనే రాష్ట్ర బీజేపీ సారథి

- ఆర్ఎస్ఎస్ వ్యక్తే కానక్కరలేదు
- చిరంజీవి నా స్నేహితుడు.. రాజ్యాంగంలో ఎన్ని పేజీలున్నాయో రాహుల్ గాంధీ కి తెలియదు.
- మీడియాతో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చిట్చాట్

2

### చలికాలం

| | కనిష్ఠం' | గరిష్ఠం |
|---|---|---|
| ఆసిఫాబాద్ | 9.4 | 30.8 |
| సంగారెడ్డి | 11.0 | 28.8 |
| రంగారెడ్డి | 13.5 | 28.2 |
| వికారాబాద్ | 13.2 | 28.3 |
| మహబూబ్నగర్ | 14.7 | 30.0 |
| కామారెడ్డి | 15.1 | 31.0 |
| రాజన్న సిరిసిల్ల | 15.3 | 29.0 |
| నాగర్ కర్నూల్ | 15.4 | 30.0 |
| భూపాలపల్లి | 15.5 | 29.5 |
| కరీంనగర్ | 15.5 | 29.0 |

### కోడిగుడ్ల ధరలు

**హెూల్ సెల్ / రిటైల్ 5.40**



హైదరాబాద్ 480-00

వరంగల్ 482-00

డజను గుడ్లు రూ.72-00

### బులియన్ ధరలు



హైదరాబాద్

(24క్యారెట్లు) 81,110

(22క్యారెట్లు) 74,350

**వెండి** (కేజీ)



హైదరాబాద్

1,04,000




## త్వరలో హైదరాబాద్

# డేటా సెంటర్ల రాజధాని



### రాష్ట్రంలో రూ.3,500 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిన ఎస్టి టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ - ఎఐ ఆధారిత క్యాంపస్ ను స్థాపించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం - సింగపూర్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం రెండో రోజు పర్యటన

హైదరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : తెలంగాణ రాష్ట్రంలో రూ.3,500 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు సింగపూర్కు చెందిన ఎస్టి టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ ముందుకు వచ్చింది. హైదరాబాద్ లోని ఫోర్త్ సిటీ ముచ్చర్ల సమీ పంలోని మీరాఖాన్పేటలో అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇంటెలి జెన్స్ (ఎఐ) ఆధారిత డేటా సెంటర్ క్యాంపస్ నన్ను స్థాపించేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో ఎస్టి టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్ అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకుంది. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్రెడ్డి సారథ్యంలో 'తెలంగాణ రైజింగ్' ప్రతినిధి బృందం రెండో రోజు సింగపూర్ పర్యటన విజ యవంతమైందని ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది. ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు సింగపూర్ లోని ఎస్టి టెలీ గ్లోబల్ డేటా సెంటర్ ఆఫీస్ నన్ను శనివారం సందర్శించి కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. అదే సందర్భంగా ముఖ్యమంత్రి సమక్షంలో పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

- తరువాయి 2 లో..



### సెమీకండక్టర్ పరిశ్రమలో పెట్టుబడులకు

# మరో ముందడుగు

హైదరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : సెమీకండక్టర్ పరిశ్రమలో కీలక పెట్టుబడులను ఆకర్షించడంలో తెలంగాణ మరో ముందడుగు వేసింది. తెలంగాణలో ఉన్న అవకాశాలు, ఆధు నిక మౌలిక సదుపాయాలు, అనుకూలమైన విధా నాలు సింగపూర్ పారిశ్రామికవేత్తలను ఆకర్షిం చాయి. ఈ భాగస్వామ్యం తెలుగు రాష్ట్రానికి కొత్త ఉద్యోగాల కల్పనతో

- తరువాయి 2 లో..

### ఆర్జి కార్లో అత్యాచారం కేసు

# నేరస్తుడు సంజయ్ రాయ్

### కోల్కతా కోర్టు నిర్ధారణ - రేపు శిక్షలు ఖరారు

### ఉరి లేదా జీవితకాల శిక్షకు అవకాశం



కోల్కతా,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించి, ఆందోళనకు దారితీసిన ఆర్.జి కర్ ప్రభుత్వ వైద్య కళాశాల ఆసుపత్రి కేసులో సంజయ్ రాయ్ను కోల్కతా న్యాయస్థానం నేరస్థుడుగా ప్రకటిం చింది. అతడికి ఎలాంటి శిక్ష విధించాలనే విషయాన్ని న్యాయ స్థానం సోమవారంనాడు వెల్లడిస్తుంది. భారతీయ న్యాయ సంహిత (బిఎన్ఎస్) చట్టంలోని సెక్షన్ 103 (1) ప్రకారం సంజయ్ రాయ్కు మరణశిక్ష లేదా యావజ్జీవ కారాగారశిక్ష పడే అవకాశాలు ఉన్నాయి. సోమవారంనాడు నేరస్థుడి చివరి వాంగ్మూలం విని శిక్ష ప్రకటించిన తర్వాత న్యాయమూర్తి రాసిన 160 పేజీలకు పైగా తీర్పు పరిపూర్ణమవుతుంది. ఈ కేసులో తనను ఇరికించారని

- తరువాయి 2 లో..

# త్వరలో హైదరాబాద్ డేటా సెంటర్ల రాజధాని

బ్రూనో లోపెజ్ ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు. దాదాపు 100 మెగావాట్ల సామర్థ్యంతో హైదరాబాద్లో ఏర్పాటు చేసే అత్యాధునిక ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ రెడీ డేటా సెంట ర్ను ఈ కంపెనీ అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నెలకొల్ప నుంది. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా డేటా సెంటర్ సామర్థ్యాన్ని పెంచుకునే సదుపాయం ఇందులో ఉంటుంది. దేశంలోనే అతిపెద్ద డేటా సెంటర్లలో ఇది ఒకటిగా నిలుస్తుందని సంస్థ వెల్ల డించింది. దాదాపు రూ.3,500 కోట్ల పెట్టుబడులతో ఈ ప్రాజెక్టు చేపట్టేందుకు ఆ కంపెనీ ముందుకురావ ట 0 తెలంగాణలో ఉన్న మౌలిక సదుపాయాలను, ప్రప చస్థాయి అనుకూలతలను చాటి చెప్పిందని తెలంగా ణ ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటించింది. ఈ స ందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాట్లాడుతూ త్వ రలోనే హైదరాబాద్ డేటా సెంటర్లకు రాజధానిగా అవ తరిస్తుందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడుల నిర్ణయం తీసుకున్నందుకు ఎస్టి టెలీ గ్లోబల్ కంపెనీ ప్రతినిధు లను అభినందించారు. తెలంగాణతో కలిసి పనిచే యడం గౌరవంగా ఉందని ఎస్టి టెలీ మీడియా గ్లోబల్ డేటా సెంటర్స్ ప్రెసిడెంట్, గ్రూప్ సిఈఓ బ్రూనో లో పె జ్ అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రగతిశీల విధానాలు సాంకే తిక ఆవిష్కరణలను ప్రోత్సహకంగా ఉన్నాయన్నారు. ప్రభుత్వం అందించే సహకారంతో ఆర్థిక వృద్ధితో పా టు ఉపాధి కల్పన, స్థిరమైన డిజిటల్ భవిష్యత్తు నిర్మిం చాలనే ఉమ్మడి లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ప్ర పంచానికి హైదరాబాద్ డేట్ హబ్ గా మారుతుందని ఐ టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రవ్యాప్తంగా ఎఐ ఆధారిత రంగంలో వస్తున్న వి నూత్న మార్పులలో హైదరాబాద్ ముఖ్యమైన పాత్ర పో షిస్తుందని అన్నారు. ప్రస్తుతం ఈ కంపెనీ హైదరాబాద్ లోని హైటెక్ సిటీలో డేటా సెంటర్ను నిర్వహిస్తోంది. కొత్త క్యాంపస్ ఏర్పాటుతో కంపెనీ కార్యకలాపాలను వి స్తరించనుంది. ఈ కంపెనీ పదేండ్లలో భారతదేశంలో ఒ క గిగావాట్ సామర్థ్యానికి విస్తరించాలనే భవిష్యత్తు ల క్ష్యంతో తెలంగాణలో పెట్టుబడులు పెడుతోందని, దశా బ్దంలో ఈ కంపెనీ దాదాపు 3.2 బిలియన్ డాలర్ల పెట్టు బడులు పెడుతుందని అంచనా వేసినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలియజేసింది.

# సెమీకండక్టర్ పరిశ్రమలో పెట్టుబడులకు మరో ముందడుగు

ి సహాయపడే అవకాశం ఉంది. సెమీకండక్టర్ పరిశ్ర మను రాష్ట్రానికి తీసుకురావడానికి తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ఈ ప్రయత్నాలు భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహప డనుంది. హైదరాబాదు గ్లోబల్ ఇన్నోవేషన్ హబ్ గా మార్చడంలో ఈ భాగస్వామ్యం కీలక పాత్ర పోషించనుంది. సింగపూర్లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం పర్యటిస్తున్నది. అందులో భాగంగా రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు సింగపూర్లో సెమీకండక్టర్ పరిశ్రమ అసోసియే షన్ (ఎస్ఎస్ఐ)తో ప్రత్యేక రౌండ్ టేండ్ చర్చ నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ సంస్థలు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. తెలంగాణలో పెట్టుబడి అవకాశాలపై చర్చించారు. ఈ సమావే శంలో ఎస్ఎస్ఐఎ ఛైర్మన్ బ్రియాన్ టాన్, వైస్ ఛైర్మన్ టాన్ యూ కాంగ్, సెక్రటరీ సి.ఎస్. ముహ తదితర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చర్చల్లో రాష్ట్రంలో సెమీకండక్టర్ పరిశ్రమ స్థాపనకు అందుబాటులో ఉన్న అనుకూలమైన పరిస్థితు లను మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. రాష్ట్రంలో ఉన్న పారిశ్రామిక వాతావరణం, ప్రపంచ పెట్టుబ డిదారులకు ప్రభుత్వం అందించే సహకారం ప్రోత్సాహకాలను వివరించారు. ప వ్యాప్తంగా సెమీకండక్టర్ పరిశ్రమ వేగంగా విస్తరి స్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో, తెలంగాణ రాష్ట్రం కీల కమైన కేంద్రంగా నిలుస్తుందని అన్నారు. తెలం గాణ ప్రభుత్వ ఆహ్వానానికి ఎఎస్ ఐఎ ప్రతినిధులు సానుకూలంగా స్పందించారు. సెమీకండ క్టర్ల పరిశ్రమల పెట్టుబడులకు ఆ సక్తి ప్రదర్శించారు. ఈ ఏ డాది చివరలో సింగపూర్ నుంచి తమ ప్రతినిధుల బృందం హైదరాబాద్ ను సంద ర్శించి, పరిశీలన జరుపుతారని తెలిపారు.తెలంగాణాకు సహకారానికి సానుకూలం:తెలంగాణ రాష్ట్రంలో నగరాలు, పట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయా లు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సాంకేతిక రంగా లలో ప్రభుత్వానికి సహకారం అందించేందుకు సింగపూర్ మంత్రి గ్రేస్ పు హైయిన్ సానుకూ లంగా స్పందించారు. తెలంగాణ రైజింగ్ లక్ష్య సాధనలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వంతో భాగ స్వామ్యం పంచుకోవాలనే రాష్ట్ర ప్రభుత్వ ఆహ్వా నాన్ని పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. ప్రధా నంగా ఫ్యూచర్ సిటీ, మూసీ పునరుజ్జీవన ప్రాజెక్ట్, నీ టి వనరుల నిర్వహణ, తెలంగాణ ఎంచుకున్నసుస్థిర వృద్ధి ప్రణాళికలపై ఎ క్కువ ఆసక్తి ప్రదర్శించారు. పలు ప్రాజెక్టుల్లో పరస్పరం కలిసి పని చేసేందు కు అంగీకరించారు. సింగపూర్ లో పర్యటిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం సింగపూర్ వాణిజ్య, ప ర్యా వరణ మంత్రి గ్రేస్ ఫు హైయిన్ తో భేటీ అయింది. తెలంగాణతో వివిధ రంగాలలో సింగపూర్ ప్రభుత్వ భాగస్వామ్యంపై ఈ సందర్భంగా చర్చలు జ రిపారు. ముఖ్యమంత్రితో పాటు ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బా బు ఉన్నతాధికారులు ఈ చర్చల్లో పాల్గొన్నారు. తెలం గాణలకు పెట్టుబడుల కు ఉన్న అపారమైన అవ కాశాలను వివరించారు. ప్రధానంగా నగరాలు, ప ట్టణాల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు, నీటి వనరుల నిర్వహణ, నైపుణ్యాల అభివృద్ధి, స్పోర్ట్స్, సెమీ కండక్టర్ల తయారీ, పర్యావరణం, శాస్త్ర సా ంకేతిక రంగాలకు ఉన్న అనుకూలతలను వివరించారు. ఉమ్మడిగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు, వాటిపై అధ్యయనం చేసేందుకు ప్రత్యేక బృందాలను గు ర్తించాలని నిర్ణయించారు. వివిధ రంగాల్లో సింగ పూర్ అనుభవాలను పంచుకోవాలని, దేశంలోనే వేగంగా వృద్ధి చెందుతున్న తెలంగాణలో సంయు క్తంగా చేపట్టే ప్రాజెక్టుల కార్యాచరణ వేగవంతం చేయాలని నిర్ణయించారు.

# నేరస్తుడు సంజయ్ రాయ్

వాదిం చారు. "నేను నా మెడలో రుద్రాక్ష ధరించాను, ఒకవేళ నేను నేరా నికి పాల్పడిఉంటే ఈ రుద్రాక్ష తెగిపోయి ఉండేది" అని పేర్కొ న్నారు. మరణించిన వైద్యవిద్యార్థిని తల్లితండ్రులు ఈ సంద ర్భంగా న్యాయమూర్తికి కృతజ్ఞతలు తెలియజేశారు. న్యాయస్థా నంపై తమకున్న విశ్వాసాన్ని కోర్టు గౌరవించిందని వారు అన్నారు. "వాస్తవాలన్నీ మీముందున్నాయి, మీరు వాటిని గౌర వించారు" అని మృతురాలి తండ్రి అన్నారు. ఆమె తల్లి తీర్పును హర్షించినప్పటికీ, తన బిడ్డకు పూర్తిన్యాయం జరగలేదన్నారు. "సంజయ్ నేరస్థ డని రుజువైంది,వైద్యపరమైన సాక్ష్యాలు రుజువు చేశాయి. విచారణ సందర్భంగా అతడు మౌనంగా ఉండిపోయాడు, అతడు నా కుమార్తెను హింసించి చంపాడు, అతడి పాత్ర ఏమిటో ఈ కేసులో రుజు వైంది, కానీ అతడొక్కడే కాదు, ఇంకా చాలామం దీని ఈ కేసులో అరెస్టు చేయాల్సి ఉంది, వారిని విచారణ చేయాల్సి ఉంది, మా పోరాటాన్ని తుది శ్వాస వరకూ కొనసాగిస్తాం' అని మృతురాలి తల్లి ఆవేదనతో అన్నారు. ఆ ఆర్.జి.కార్ ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణ పొందు తున్న పోస్టు గ్రాడ్యుయేట్ వైద్యవిద్యార్థిని (31)పై అత్యాచారానికి పాల్పడి ఆ పై హత్య చేసిన 162 రోజుల తర్వాత శనివారంనాడు కోర్టు నేరస్థుడెవరో నిర్ధారించింది. "ఈ కేసులో సంజయ్ రాయ్ విధుల్లో ఉన్న వైద్య విద్యార్థినిపై లైంగిక దాడి చేశాడు, ఆమె గొంతు నులిమి చంపాడు, అతడిపై వచ్చిన ఆరోపణలను కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ ఆధారాలతో రుజువు చేసింది. దీంతో న్యాయమూర్తి సంజయ్ రాయ్ను నేరస్థుడుగా నిర్ధారించారు, సోమవారంనాడు సీల్దా కోర్టు తీర్పు ప్రకటిస్తుంది" అని అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి అనిర్బన్ దాస్ చెప్పారు. సంజయ్ను ఇదే కోర్టులో విచారణ జరిపారు. సోమవారం మధ్యాహ్నం 12.30 గంటలకు న్యాయస్థానం అతడి వాంగ్మూ లాన్ని వింటుంది. ఆ తర్వాత శిక్ష ప్రకటిస్తుంది. గత ఏడాది నవంబరునెలలో ఇతరులెవరికీ అనుమతిలేని పద్ధతులలో కోర్టు విచారణ ప్రారంభమైంది. రెండు నెలలపాటు విచారణ జరిపిన అనంతరం నిందితుణ్ణి నేరస్థుడుగా నిర్ధారించారు. బిఎన్ఎస్ లోని సెక్షన్ 64 కింద సంజయ్యన్ను నేరస్థుడని గుర్తించారు. జనవరి 9న కోర్టు విచారణ పూర్తయింది. సంజయ్ రాయ్ వాంగ్మూలం తీసుకునేం దుకు మీడియా ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తుం డగా, పోలీసులు మాత్రం అతడిని వారికి కనిపించ కుండా కట్టుదిట్టమైన బందోబస్తుమధ్య కోర్టు గది నుండి బయటకు తరలించారు.సంజయ్ య్ 2019లో కోల్కతా ప్రకృతి వైపరీ త్యాల నియంత్రణ విభాగంలో తాత్కాలిక ప్రాతిపది కపై పౌర వాలంటీరుగా ఉద్యోగంలో చేరాడు. అత డికి నెలకు రూ.12,000 వేతనం లభిస్తుంది. పోలీ సులు విధులన్నీ అతగాడు కూడా నిర్వహించినప్ప టికీ పర్మినెంటు పోలీసు ఉద్యోగులకు లభించే ఆర్థిక ప్రయోజనాలేమీ సంజయ్ య్కు ఉండవు. ఉద్యో గంలో చేరిన కొన్నాళ్ళకు అతడిని ఆర్.జి.కార్ ఆసు పత్రిలో ఔట్ పోస్టు బాధ్యతల నిర్వహణకు పంపిం చారు. దీంతో ఆసుపత్రిలోని అన్ని విభాగాలతో అత డికి పూర్తి పరిచయం ఏర్పడింది. పూర్తి స్వేచ్ఛ లభిం చింది. ఒక సివిక్ వాలంటీరుగా పోలీసు శాఖతో ఉన్న అనుబంధాన్ని, ఆ అవకాశాన్ని సంజయ్ రాయ్ తన స్వప్రయోజనాలకోసం దుర్వినియోగం చేశాడని సిబిఐ తన ఛార్జిషీటులో పేర్కొంది. ప్రభుత్వ ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న వైద్యవి ద్యార్థినిపై అతి దారుణంగా అత్యాచారానికి పాల్ప డ్డాడని పేర్కొంది. తొలుత ఈ కేసును కోల్కతా పోలీసులు దర్యాప్తు చేశారు. ఆగస్టు 10న అతడిని అరెస్టు చేశారు. తర్వాత కోర్టు ఈ కేసు దర్యాప్తును సిబిఐకి బదిలీ చేసింది. పోలీసుల తరపున స్వచ్ఛంధ పౌర వాలంటీరుగా ఆ ర్.జి.కార్ ప్రభుత్వ కాలేజీ ఆసుపత్రి ఔటోపోస్టో పనిచేస్తున్న సంజయ్ రాయ్ అదే ఆసుపత్రిలో శిక్షణ పొందుతున్న పోస్టు గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థినిపై 20 24 ఆగస్టు 9వ తేదీన అత్యాచారం చేశాడు. ఆ తర్వాత ఆమెను గొంతు నులిమి హత్య చేశాడు. ఆమె మృతదేహం ఒక రోజు తర్వాత ఆసు పత్రి సెమినార్ గదిలో లభించింది.దీంతో నింది తుణ్ణి శిక్షించాలని కోరుతూ దేశవ్యాప్తంగా ఆందోళ నోద్యమం చెలరేగింది.

# రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారు

హైదరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సీఎం గారూ... మీ పాలనలో వేతనాలు అందక ఉద్యోగులు రోడ్డెక్కుతున్నారని మండిపడ్డారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... ఇచ్చిన హామీలు అమలు చేశామని ఢిల్లీకి వెళ్లి మరీ అబద్ధాలు చెప్పారన్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే వేతనాలు చెల్లిస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి చిరు ఉద్యోగుల కష్టాలు కనిపించకపోవడం దురదృష్టకరమన్నారు. నాలుగు నెలలుగా పంచాయతీ కార్మికులు, మూడు నెలలుగా ఎంజీఎన్ఆర్ఈజీఎస్ ఉద్యోగులు, నెల గడిచినా మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులు వేతనాలు అందక కష్టాలు పడుతున్నారన్నారు. ఎంజీఎన్ఆర్ఈజీఎస్‌లో ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్, ఏపీఓలు ఇలా వేలాదిమంది చిరు ఉద్యోగులు... తమకు వేతనాలు చెల్లించాలంటూ ప్రభుత్వానికి దరఖాస్తు పెట్టుకున్న దయనీయ పరిస్థితి నెలకొందన్నారు. నెలలు గడిచినా వేతనాలు రాకపోవడంతో చిరు ఉద్యోగులకు కుటుంబ పోషణ భారమై, అప్పుల పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుర్చీని కాపాడుకోవడం కోసం ఢిల్లీకి చక్కర్లు కొట్టడం, విదేశాలకు వెళ్లి వేల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామని డబ్బా కొట్టుకోవడం తప్ప చేసిందేమీ లేదన్నారు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి పాలనపై దృష్టి సారించాలన్నారు.

# త్వరలోనే రాష్ట్ర బీజేపీ సారథి



హైదరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : బీజేపీకి కాబోయే రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ఎస్కు చెందిన వ్యక్తే అయి ఉండా లన్న నియమమేది లేదని కేంద్ర బొగ్గు, గను ల శాఖ మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డిస్పష్టం చేశారు. బీఆర్ఎస్ నుంచి బీజేపీలో చేరిన ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్కు సైతం బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు అయ్యేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఆర్ఎస్ఎస్లో ఉన్నా లేకపోయి నా అధిష్టానం నిర్ణయించిన వారికే బీజేపీ అధ్యక్ష పదవి దక్కుతుందన్నారు. శనివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన పలు అంశాలపై మీడియా చిట్చాట్లో మాట్లాడారు.. వారం రోజుల్లో పార్టీ జిల్లాల అధ్యక్ష ఎన్ని కలు ముగుస్తాయని ఆ తర్వాత రాష్ట్ర అధ్యక్ష నియామకమేనని తెలిపారు. మహిళలకు పార్టీ పదవుల్లో 33శాతం రిజర్వేషన్ విధా నం అమలు చేస్తున్నామని తెలిపారు. రాబో యే ఏ ఎన్నికల్లోనూ రాష్ట్రంలో బీజేపీ ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోదని తేల్చిచెప్పా రు. స్థానిక ఎన్నికల్లో ప్రతి చోటా తమ పార్టీ అభ్యర్థులు పోటీ చేస్తారని వెల్లడించారు.

**జీహెచ్ఎంసీలో లైట్లు వేసే పరిస్థితి లేదు**

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అలివికాని హామీలు ఇచ్చి కనీసం సంక్షేమ పథకాలను అమలు చేసే పరిస్థితుల్లో కూడా లేదని కిష న్రెడ్డి ఆరోపించారు. జీహెచ్ఎంసీలో 7 నెలలుగా కనీసం వీధిలైట్లు వేసేందుకు కూడా వారి వద్ద డబ్బులు లేవన్నారు. కేంద్రం వరంగల్, కొత్తగూడెం, ఆదిలాబాద్ ఎయిర్పోర్టులను నిర్మించేందుకు సిద్ధంగా ఉందని కానీ రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణలో వెనకబడిందన్నారు. తాము కష్టపడి పసుపు బోర్డు తెస్తే తమ లేఖల వల్ల వచ్చిందని ఓ మంత్రి చెప్తున్నారని... లేఖలతో పసుపు బోర్డు వస్తుందా అని ప్రశ్నించారు.

**అంబర్ పేటలో ఫ్లై ఓవర్ నిర్మిస్తే కనీసం భూసేకరణ**

కూడా చేయకుండా తెలంగాణ సర్కారు అభి వృద్ధిని అడ్డుకుంటోందన్నారు. కేంద్రం నిబంధనల మేరకు ఉంటేనే మూసీకి నిధుల విడుదల ఉంటుందని తెలిపారు. ఇండ్లు కూలగొట్టకుండా చేసే మూసీ అభివృద్ధిని తాము స్వాగతిస్తామన్నారు. హైడ్రా కొత్తదేం కాదని.. పేర్లు మార్చి ప్రచారం చేసుకుంటు న్నారని తెలిపారు.

**ఉచిత పథకాలకు వ్యతిరేకం కాదు..**

ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ ఉచిత హామీలపై మాట్లాడుతూ.. తాము ఏనాడు ఉచితాలకు వ్యతిరేకమని చెప్పలేదన్నారు. అధికారం కోసం అడ్డమైన హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడం కరెక్టు కాదని, ఆదాయ, వ్యయాలపై అంచనా ఉండి పద్దతి ప్రకారం ఉచితాలు ఇవ్వాలన్నారు.

**చిరంజీవి నా మిత్రుడు..**

సినీ నటుడు చిరంజీవికి రాజ్యసభ అవ కాశం కల్పిస్తారని జరుగుతున్న ప్రచారంపై కిషన్రెడ్డి స్పందించారు. చిరంజీవి తనకు ఎప్పటి నుంచో మంచి మిత్రుడని, ఆ పరి చయం వల్లే తమ ఇంటి కార్యక్రమాలకు హాజరైనట్లు వెల్లడించారు. ఆయన రాజకీ యాల్లోకి మళ్లీ వస్తారని తనకు తెలియద న్నారు.

# కేటీఆర్ వ్యాఖ్యలపై కొండా సురేఖ ఆగ్రహం



హైదరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : ఉప ఎన్నికలు వస్తాయంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడటం విడ్డూరమని, ఉప ఎన్నికలు రావడానికి తమ ప్రభుత్వం మైనార్టీలో లేదని తెలంగాణ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉందని, ఆ కాలంలో ప్రజలకు ఏం చేశారో చెప్పాలని నిలదీశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు.రైతు రుణమాఫీ విషయంలో ప్రజల్లో లేనిపోని అనుమానాలను సృష్టిస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ ప్రధాన ప్రతిపక్ష నేత అని, ఆయన ప్రజల తరపున పోరాటం చేయాలని, కానీ ఇప్పటికీ బయటకు రావడం లేదని మండిపడ్డారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అన్ని హామీలు అమలు చేశామని వారు శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కానీ తాము అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలోనే, తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసిందన్నారు.




# 21న నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎన్నికలు

- ఐక్యంగా సమస్యలు అధిగమించాలి
- నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు



సంగారెడ్డి,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : నాయి బ్రాహ్మణులు సమస్యలను అధిగమించేందుకు ఐక్యతను చాటాలని సంగారెడ్డి నాయీ బ్రాహ్మణ సేవా సంఘం పట్టణ అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు పేర్కొన్నారు. శనివారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో సంగారెడ్డి పట్టణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంగారెడ్డి పట్టణం నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఈనెల 21 మంగళవారం ఉదయం 10 గంటలకు జడ్పీ కార్యాలయంలోని సమావేశ మందిరంలో సంఘ ఎన్నికల నిర్వహిస్తున్నామని తెలిపారు. 21 నాడు సంఘీయులు అందరూ సమావేశానికి హాజరై పండుగ వాతావరణంలో ఎన్నికలు నిర్వహించుకుందామని పిలుపునిచ్చారు. కావున అందరూ నాయిలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ సమావేశాన్ని విజయవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా కోరారు. ఈ సన్నహాక సమావేశంలో దత్తాత్రేయ, సాయినాథ్, మారేపల్లి నర్సింలు, చేర్యాల ఆంజనేయులు, వీరయ్య, రంజోల్ ప్రభు, సత్తయ్య, మురహరి, వీరభద్ర అంజయ్య, శేఖర్, పెంటయ్య, చరణ్, శ్రీశైలం, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు 30 రోజుల్లో కార్ డ్రైవింగ్ నేర్చుకోవడం గర్వించదగ్గ విషయం

- జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు




సంగారెడ్డి ,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : మహిళలు 30 రోజుల్లో డ్రైవింగ్ శిక్షణ పూర్తి చేసుకొని పురుషులకు తామేమి తక్కువ కాదని నిరూపించారని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కేంద్రంలో ఎంపిక చేసిన మహిళలకు 30 రోజులపాటు కార్ డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. శిక్షణ కార్యక్రమం ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శిక్షణ పొందిన మహిళలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడారు. సాధారణంగా డ్రైవింగ్ వృత్తిలో పురుషులే ఎక్కువగా ఉంటారని కానీ ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు కూడా ఈ రంగంలో ఉపాధి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. మహిళలు కార్ డ్రైవింగ్ తో మహిళా ఉద్యోగులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా నుండి హైదరాబాదులోని హైటెక్ సిటీ ప్రాంతానికి చేరువలో ఉండడంతో ప్రతిరోజు ఎంతో మంది మహిళా ఉద్యోగులు హైదరాబాద్ కు రాకపోకలు సాగిస్తుంటారని ,అలాంటి వారికి మహిళా క్యాబ్ డ్రైవర్లు అందుబాటులోకి వేస్తే ఎంతో ప్రయోజనం కలుగుతుంది అన్నారు. మహిళలు శిక్షణ పొందడంతో సరిపెట్టుకోకుండా లెర్నింగ్ లైసెన్స్ తో పాటు ,శాశ్వత లైసెన్స్ కూడా తీసుకొవలనిసూచించారు . ఇంకా శిక్షణ నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలన్నారు. మహిళలు శాశ్వత లైసెన్స్ పొందితే ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాల ద్వారా ప్రయోజనం పొందే అవకాశం ఉంటుందన్నారు. డ్రైవింగ్ వృత్తిలో నైపుణ్యం సాధించుకొని శాశ్వత లైసెన్సు పొంది ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడంతో పాటు సేఫ్టీ డ్రైవింగ్ చేస్తూ తమ కుటుంబాల ఆర్థిక ఎదుగుదలకు మహిళలకు కృషి చేయాలని పేర్కొన్నారు . ఈ సందర్భంగా 30 రోజులు శిక్షణ ముగించుకున్న 33 మంది మహిళలకు సర్టిఫికెట్స్ ప్రదానం చేశారు. శిక్షణలో మహిళలు పొందిన డ్రైవింగ్ పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అనంతరం కలెక్టర్ వల్లూరు క్రాంతి పాత డిఆర్డిఏ కార్యాలయం నుండి తన క్యాంపు కార్యాలయం వరకు స్వయం ఉపాధి పథకం కింద శిక్షణ పొందిన మహిళ డ్రైవర్ కారు నడుపుతుండగా అందులో కూర్చొని క్యాంప్ కార్యాలయానికి చేరుకున్నారు. డి ఆర్ డి ఏ, ఎస్బిఐ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా జిల్లాలోని మహిళలకు మగ్గం వర్క్ పై శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు వారికి స్వయం ఉపాధి పథకాల కింద రుణాలు ఇప్పించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం జయశ్రీ, శిక్షణ కో ఆర్డినేటర్ కె శివశంకర్,ట్రైనర్ రామమూర్తి ,పి నర్సింలు,రవిశేఖర్ తదితరులు పాల్గొన్నారు.




# జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయాలి

- కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి జర్నలిస్టు సంఘాల విజ్ఞప్తి

హైదరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : మీడియా రంగంలో పనిచేసి పదవీ విరమణ పొందిన జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ విధానం అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలు జర్నలిస్టు సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ఈ మేరకు ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజె)జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య, ఉపాధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్ తదితరులు శనివారం కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. మీడియా రంగంలో పనిచేసి ఉద్యోగ విరమణ చేసిన పాత్రికేయులకు వృద్ధాప్యంలో ఎటువంటి సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ఇలాంటి జర్నలిస్టుల కోసం పెన్షన్ స్కీం అమలు చేస్తామని గతంలో కేంద్ర సమాచార, ప్రసారాల శాఖ మంత్రి స్వర్గీయ సుష్మాస్వరాజ్ హామీ ఇచ్చారని వారు గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఒకే విధమైన జాతీయ పెన్షన్ స్కీం అమలు చేయాలన్న డిమాండ్ దేశవ్యాప్తంగా జర్నలిస్టు సంఘాల నుంచి వస్తున్నదని అన్నారు. అదే విధంగా కేంద్ర ప్రభుత్వ పరిధిలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల రైల్వే పాస్ లు, ప్రత్యేక రక్షణ చట్టం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు వంటి పలు సమస్యలను వారు ప్రస్తావిస్తూ, ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మంత్రిని కోరారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీల ప్రభుత్వ స్థలాలు ఇవ్వొద్దని ఇటీవల సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన విషయాన్ని వారు గుర్తుచేస్తూ, కోర్టు తీర్పు వల్ల జర్నలిస్టులకు అన్యాయం జరుగుతుందని అన్నారు. జర్నలిస్టులను ఇతర ఉన్నత వర్గాలతో పోలుస్తూ సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం బాధాకరమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం స్పందించి కోర్టు తీర్పు నిబంధన నుంచి జర్నలిస్టులకు మినహాయింపు లభించే విధంగా చర్యలు తీసుకుని జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు న్యాయం జరిగేలా చూడాలని వారు కోరారు. మంత్రి కిషన్ రెడ్డి స్పందిస్తూ, జర్నలిస్టులకు పెన్షన్ స్కీం అమలు చేసే అంశాన్ని కేంద్ర సమాచార ప్రసారాల మంత్రితో చర్చించి పెన్షన్ స్కీం అమలుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అదే విధంగా హౌసింగ్ సొసైటీలపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అంశం న్యాయ శాఖ పరిధిలో ఉన్నందున, దీనిపై కేంద్ర న్యాయశాఖ మంత్రితో మాట్లాడతానని మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమం లో టి డబ్ల్యూజె ఎఫ్ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు రాయికోటి నర్సింలు, జైపాల్ తదితరులు పాల్గొన్నారు.



# సత్వార్ లో భక్తిశ్రద్ధలతో రుస్తుం షహీద్ ఉర్స్ ఉత్సవాలు



జహీరాబాద్,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : మండలం లోని సత్వార్ గ్రామంలోని రుస్తుం షహీద్ దర్గాలో ఉర్స్ ఉత్సవాలు ఘనంగా జరిగింది. ఉర్స్ ఉత్సవాల్లో భాగంగా గ్రామం లో దర్గా వరకు గంధం తీసుకెళ్లి భక్తి పాటలతో దర్గాకు చేరుకొని చదర్ సమర్పించి గంధం ఎక్కించి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ ఉత్సవాల్లో తెలంగాణ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ మాజీ చైర్మన్ మమ్మద్ తన్వీర్ దర్గాను దర్శించుకుని ప్రత్యేక ప్రార్థనలు చేశారు ఆయనకు ఉత్సవాల్లో భాగంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు సలోవోద్దీన్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20 లోగా క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి చేయాలి



గుమ్మడిదల,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల ద్వారా అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు వీలుగా అధికారులు క్షేత్ర స్థాయిలో నిర్వహిస్తున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం పరిశీలించారు. గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామంలో సర్వే బృందం క్షేత్రస్థాయి పరిశీలన జరుపుతున్న తీరును తనిఖీ చేశారు. వివిధ సంక్షేమ కార్యక్రమాల అమలు కోసం అర్హులను గుర్తించేందుకు అవలంభిస్తున్న విధానాలను, సర్వే బృందాలు ఇంటింటికి తిరుగుతూ సేకరిస్తున్న వివరాలను కలెక్టర్ పరిశీలించారు. క్షేత్రస్థాయి పరిశీలన సందర్భంగా సేకరించిన వివరాలను రిజిస్టర్లలో స్పష్టంగా నమోదు చేయాలని కలెక్టర్ సర్వే సిబ్బంది నీ ఆదేశించారు. త్వరితగతిన ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని, తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితా రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట సంగారెడ్డి రెవిన్యూ డివిజన్ అధికారి. రవీందర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి అఖిలేష్ రెడ్డి, తహసీల్దార్ గంగాభవాని, ఎంపీడీఓ. ఉమాదేవి,ఎ ఓ . శ్రీవివాస్. ఉప తహసీల్దార్ . కరుణాకర్ రావు. ఆర్ ఐ శ్రీనివాస్ రెడ్డి. మండల సర్వే అధికారులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

- జిల్లా పంచాయతీరాజ్ అధికారి సాయి బాబా



జోగిపేట,జనవరి 19 ( పెన్ గన్ న్యూస్ ) : ఆందోల్ మండలం పోసాన్ పేట్ అన్నాసాగర్ గ్రామాల్లో శనివారం జిల్లా పంచాయతీ రాజ్ అధికారి సాయిబాబా పరిశీలించారు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా నూతన ఆహార భద్రత కార్డులను ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వేను శనివారం ఆకస్మకంగా తనిఖీ చేశారు పోసాని పేట్ అన్నా సాగర్ గ్రామాల్లో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములను అసైన్మెంట్ భూములను పరిశీలించారు జిల్లా పాలన అధికారి మరియు ఎంపీ ఓ సోమనారాయణ అధికారులు పాల్గొన్నారు.

# యూ బి కంపెనీ అక్రమ లేఆఫ్ ను వెంటనే రద్దు చేయాలి

**- సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**



కొండాపూర్,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామ పరిధిలో ని యూబీ కంపెనీ అక్రమంగా ప్రకటించిన లేఆఫ్ను వెంటనే రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు..నేడు ఒక ప్రకటన విడుదల చేశారు. ఉన్నట్లుండి కొండాపూర్ మండలం మల్లేపల్లి గ్రామ పరిధిలో ని యూబీ కంపెనీ అక్రమంగా లేఆఫ్ ప్రకటించడంతో ఏండ్లుగా పనిచేస్తున్న పర్మినెంట్, కాంట్రాక్టు కార్మికులు ఉపాధిని కోల్పోవాల్సి వస్తుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించి యూబీ కంపెనీ ఉత్పత్తిని కొనసాగించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.. ప్రభుత్వం, యూబీ కంపెనీల దోబూచులాటల మధ్య కార్మికుల జీవితాలు దెబ్బతినే ప్రమాదముందని అన్నారు.లేఆఫ్ను రద్దు చేసి యూబీ కార్మికులకు పని కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం దిగిరాకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం అన్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణి






సదాశివపేట,జనవరి 18 ( పెన్ గన్ న్యూస్ ) : సదాశివపేట లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండలానికి సంబంధించిన వివిధ గ్రామాల 32 మంది లబ్ధిదారులకు 10 లక్షల ఆరువేల 500 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ ఆదేశాలతో సదాశివపేట పిఎసిఎస్ చైర్మన్ పబ్బతి రత్నాకర్ రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు పెద్ద గొల్ల ఆంజనేయులు లబ్ధిదారులకు అందజేశారు గత పది సంవత్సరాల నుండి వివిధ అనారోగ్య కారణాలవల్ల రోగాల బారినపడిన బాధితులకు అండగా నిలుస్తూ ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఖర్చుల నిమిత్తము చెక్కుల రూపంలో ఇప్పిస్తున్నటువంటి గౌరవ శాసనసభ్యులు గారికి లబ్ధిదారుల తరపున మండలం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యువ నాయకులు చింత సాయినాథ్ గారు మాజీ ఎంపీపీ తొంట యాదమ్మ కృష్ణయ్య మండల పార్టీ ప్రధాన కార్యదర్శి అరిఫోద్దీన్ తాజా మాజీ ఎంపీటీసీలు సత్యనారాయణ మాధవరెడ్డి సుధాకర్ అల్లం లలిత రవికుమార్ మాజీ సర్పంచులు మునిగే నవీన్ లక్ష్మారెడ్డి సంగమేశ్వర్ నల్లోల్ల కుమార్ నరేష్ గౌడ్ మానయ్య రాములు స ల్లావుద్దీన్ హరీష్ ప్రసాద్ గౌడ్ సంగన్న శ్రీశైలం శ్రీనివాస్ రెడ్డి బసవరాజ్ రమేష్ గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.












Printed,Published and owned by Thallamalla Yadagiri,Printed at Jyothi Printers,Flat No.5-8-339,Shams nagar,B.T.S Dist - Nalgonda,Pin-508001, Telangana, Phone No: 9441284927,9701678784 Mail id : pengannews@gmail.com,RNI Regn No TELTEL /2015/61272